GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణ దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
మంగళవారం 17-3-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్




# పరిమిషన్ ఒక చోట
# పాఠశాల మరొకచోట

- సీబీఎస్ఈ పేరుతో అడ్మిషన్ల దందా
- వాగు కింద పాఠశాలడ వర్షాకాలంలో ప్రమాద సూచనలు
- రోడ్డుపక్కనే స్కూల్‌డ విద్యార్థుల భద్రతపై ఆందోళన
- రోడ్డుపక్కనే పాఠశాలడ ప్రమాదం పొంచి ఉందా?
- అధికారుల మౌనం ఎందుకు?
- ఎంఈఓ తీరుపై ఎస్ఎఫ్ఐ ఆగ్రహం స్కూల్ యాజమాన్యంపై చర్యలు ఎక్కడ?
- అధికారులు స్పందించాలంటూ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అజయ్ డిమాండ్

**నర్సాపూర్, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, మార్చి 16:**

మెదక్ జిల్లా నర్సాపూర్ పట్టణ పరిధిలోని దౌల్తాబాద్‌నర్సాపూర్ రోడ్డుపై ఉన్న శ్రీ వత్సల్ గురుకుల్ పాఠశాల వ్యవహారం వివాదాస్పదంగా మారింది. ఒక చోట అనుమతి తీసుకుని మరోచోట పాఠశాలను నిర్వహిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అదనంగా సీబీఎస్ఈ పేరుతో అడ్మిషన్లు చేపడుతూ తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని విద్యార్థి సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. పాఠశాల భవనం వాగు కింద భాగంలో ఉండటంతో వర్షాకాలంలో నీట మునిగే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాగే దౌల్తాబాద్‌నర్సాపూర్ ప్రధాన రహదారి పక్కనే ఉండటంతో విద్యార్థుల భద్రత ప్రశ్నార్థకంగా మారిందని వారు పేర్కొంటున్నారు. ముఖ్యంగా రోడ్డు దాటే సమయంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని విద్యార్థి సంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

9లో

# చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రి కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

- ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి...
- కమ్యూనిటీ హెల్త్ సెంటర్ పరిశీలన...
- యాదాద్రి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



2లో

## విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించాలి

**పాఠశాలలు, వసతి గృహాలను పరిశీలించిన కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, మార్చి 16: క్రైమ్ మిర్రర్) :** ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. సోమవారం మంచిర్యాల పట్టణంలోని రాజీవ్‌నగర్‌లో ఉన్న ఆదర్శ పాఠశాలను సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, తరగతి గదులు, పరిసరాలు, మధ్యాహ్న భోజన పథకం అమలును పరిశీలించారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టికాహారం అందించాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.బాలికల వసతి గృహంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన ఆయన పనులను వేగవంతం చేయాలని సూచించారు. అనంతరం హాజీపూర్ మండలం గుడిపేట సమీపంలోని చందనాపూర్ పట్టణ ఆవాస పాఠశాలను సందర్శించి అక్కడ చేపట్టిన అదనపు గదులు, ఇతర అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు. పనులను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.పాఠశాల వంటశాలను పరిశీలించిన కలెక్టర్ విద్యార్థుల ఆహారం తయారీలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యావసర సరుకులు వినియోగించాలని తెలిపారు. ఆహారం తయారీ సమయంలో సిబ్బంది శుభ్రత నిబంధనలు పాటించాలని సూచించారు.ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని, అందుకు అనుగుణంగా విద్యార్థులకు గుణాత్మక విద్య అందించాలని ఆయన పేర్కొన్నారు.

# చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రి కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**చౌటుప్పల్,మార్చి 16, క్రైమ్ మిర్రర్ :** ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్యాధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండి మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. సోమవారం చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. కలెక్టర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లోని ప్రతి విభాగాన్ని క్షుణ్ణంగా ఆయన పరిశీలించారు. ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది ఎంత మంది విధులు నిర్వహిస్తున్నారని సంబంధిత అధికారులు అడిగి తెలుసుకున్నారు.ప్రతి రోజు ఉదయం ఎంత మంది విధులు నిర్వహిస్తున్నారని, రాత్రి వేళలో కూడా ఎంతమంది సిబ్బంది విధులు నిర్వహిస్తుంటారని ఆరా తీశారు.ఎమర్జెన్సీ కేసులు వచ్చినపుడు ఇక్కడే వైద్యం అందిస్తారా, లేక బయటకు పంపిస్తారా అని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.ప్రతి రోజు ఓపి కి ఎంతమంది వస్తున్నారని ఓ.పి రిజిస్టర్ ను పరిశీలించారు. గత నెలలో ఈ ఆసుపత్రిలో ఎన్ని సాధారణ ప్రసావాలు జరిగాయని తెలుసుకున్నారు. కలెక్టర్ ఆసుపత్రి లోని వార్డులను తిరుగుతూ, పేషెంట్ల వద్ద కు వెళ్లి వారి ఆరోగ్యం పరిస్థితులను గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్యులు, సిబ్బంది సమయానికి అందుబాటులో ఉండి చికిత్సలు అందిస్తున్నారా అని పేషంట్ ను అడిగి తెలుసుకున్నారు.ఫార్మసి రూమ్ లో మందుల స్టాక్ రిజిస్టర్ ను, మందులను పరిశీలించారు. అవసరమైన ఔషధాలు అన్ని అందుబాటులో ఉన్నాయా అని ఆరా తీశారు. గడువు ముగిసిన



మందులను చెక్ చేయాలన్నారు. పేషెంట్లకు ఇచ్చే మందులను ఒకటికి రెండుసార్లు చెక్ చేసి ఇవ్వాలన్నారు.ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న బాలింతలతో కలెక్టర్ మాట్లాడారు. డెలివరీ సమయంలో డాక్టర్లు ఎలా చూసుకున్నారని,పుట్టిన బిడ్డ కి వ్యాక్సిన్ వేశారా అని అడిగారు.వాక్సిన్ ను అందుబాటులో ఉంచాలన్నారు.రోజు మంచి భోజనం పెడుతున్నారా, భోజనం రుచి కరంగా వుంటుందా అని పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్, మునుగోడు ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్, డాక్టర్ అలివేలు, వైద్యులు, ఆస్పత్రి సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలోని వాస్తవాలు మరిచి గవర్నర్ ప్రసంగం

**ఉద్యమ చరిత్రను చెరిపేసేందుకే రేవంత్ సర్కార్ కుట్ర - కప్పాటి పాండురంగారెడ్డి**

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ శాసనసభ ప్రాంగణంలో గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఆవిష్కరించిన బతుకమ్మ లేని తెలంగాణ తల్లి విగ్రహం ఎంత మాత్రమూ తెలంగాణ ఆత్మకు ప్రతిరూపం కాదుని, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితమ్మ తెలిపినట్టుగా బతుకమ్మ సమస్త తెలంగాణ సంస్కృతికి ప్రతీక తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కప్పాటి పాండురంగారెడ్డి తెలిపారు. చరిత్ర నిర్మాణంలో పాల్గొనని వారు మొదట చేయాలనుకునే పని చరిత్రను చెరిపేయాలని చూడడం, కుదరకపోతే వక్రీకరించాలని చూడడం, ఇప్పుడు తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న పనులు ఇవేనని, నేడు తెలంగాణలో నూటికి 90మందికి రేవంత్ రెడ్డి కన్నా గొప్ప తెలంగాణ ఉద్యమ నేపథ్యం ఉన్నది. తనకు స్థానం లేని ఉద్యమ చరిత్రను రూపుమాపాలనే అల్పసంతోషం తప్ప ఇది మరొకటి కాదు. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా గవర్నర్ శివప్రతాప్ శుక్లా చేసిన ప్రసంగం పట్ల తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తోందని ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకుంటూ, అంకెల గారడీతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం జరిగిందని, 2047 నాటికి 3ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ అని కలలు చూపిస్తున్న ప్రభుత్వం, ప్రస్తుతం అప్పుల ఊబిలో ఉన్న రాష్ట్రాన్ని ఎలా గట్టెక్కిస్తుందో చెప్పడం లేదని భవిష్యత్తు గురించి ఊహాచిత్రాలు గీస్తూ, నేటి నిరుద్యోగతను, ఆర్థిక ఇబ్బందులను గాలికొదిలేశారు.ఐజీహెచ్‌ఎంసీ విభజన - పరిపాలనా సౌలభ్యమా? రాజకీయ స్వార్థమా?: హైదరాబాద్ నగరాన్ని విస్తరిస్తూ జీహెచ్‌ఎంసీని మూడు ముక్కలు చేయడం వెనుక గల అసలు ఉద్దేశం రాజకీయ ఆధిపత్యమే తప్ప ప్రజల సౌకర్యం కాదు. దీనివల్ల సామాన్యుడికి ఒరిగేదేమీ లేదు, కేవలం అధికారుల సంఖ్య, ఖర్చు పెరుగుతుంది. మూసీ నది ప్రక్షాళన పేరుతో వేల కోట్ల రూపాయల ప్రాజెక్టులు ప్రకటిస్తున్నారు కానీ, దాని వల్ల నిరాశ్రయులవుతున్న వేలాది పేద కుటుంబాల పరిస్థితి ఏంటి, హిమాయత్‌సాగర్ నుంచి గాంధీసరోవర్ వరకు అభివృద్ధి అంటే.. కేవలం రియల్ ఎస్టేట్ వ్యాపారమా? ఇక రైతు భరోసా - క్షేత్రస్థాయిలో అన్యాయం: 9 రోజుల్లో రూ.9వేల కోట్లు ఇచ్చామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం, ఇంకా ఎంతమంది కౌలు రైతులు, సామాన్య రైతులు సాయం అందక కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారో పట్టించుకోవడం లేదు. 'రేర్' నమూనా పేరుతో



వ్యవసాయాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే కుట్ర జరుగుతోంది. 4 లక్షల ఇళ్ల నిర్మాణం అని చెబుతున్న ప్రభుత్వం, గతంలో పెండింగ్‌లో ఉన్న ఇళ్లకు నిధులు ఎందుకు విడుదల చేయడం లేదు? కొత్త ఇళ్ల మంజూరు కేవలం కాగితాలకే పరిమితం కాకూడదు. వరంగల్, ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుల ముచ్చట దశాబ్దాలుగా వింటున్నదే. ఇవన్నీ ఎన్నికల తాయిలాలుగానే కనిపిస్తున్నాయి తప్ప, సామాన్యుడి రవాణా కష్టాలను తీర్చేవి కావు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ప్రజాపాలన' కేవలం దరఖాస్తుల స్వీకరణకే పరిమితమైంది. పరిష్కారం చూపని 47 వేల పిటిషన్ల గణాంకాలు దేనికి సంకేతం? ప్రజల ఆకాంక్షలకు భిన్నంగా, కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాసే విధంగా ఈ ప్రసంగం ఉంది. 'జాగృతి' తెలంగాణ ప్రజల పక్షాన నిలబడి, ఈ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటుందని పాండురంగారెడ్డి అన్నారు.



# రెవరెండ్ పాస్టర్ జ్ఞాపకార్థ సమావేశం

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ జిల్లా మహాదేవాపూర్ మండలములోని కాళేశ్వరంలో రెవరెండ్ పాస్టర్ నల్లబూగ. ఆదాము గారి జ్ఞాపకార్థ కూడిక లో కాటారం డివిజన్ కమిటీకి సంబంధించిన 5 మండలాలలోని పాస్టర్స్ అందరూ పాల్గొని కుటుంబ ఆదరణ కొరకు ప్రార్థించి ఆదాము గారి సేవలను జ్ఞాపకం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాటారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఏఎంసీ అధ్యక్షులు పంతకాని. తిరుమల- సమ్మయ్య పాల్గొని ఆదాముకి నివాళి సమర్పించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కమిటీ అధ్యక్షులు యం. దేవిడ్ మార్క్, గౌరవ అధ్యక్షులు అబ్రహం, జాయింట్ సెక్రెటరీ ప్రకాష్, సలహాదారులు రవి డానియల్, కమిటీ మెంబర్ జాన్ పాస్టర్,మహదేవాపూర్ మండల్ మరియు ఆయా మండలాల కమిటీ ప్రెసిడెంట్లు, సెక్రటరీలు, పాస్టర్లందరూ పాల్గొనడం జరిగింది.

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్ ఇఫ్తార్: జీఎం ఎన్. రాధాకృష్ణ

**ఎల్లందు క్లబ్‌లో ముస్లిం సోదరులకు ఘనంగా విందు**

**మందమర్రి, మార్చి 16(క్రైమ్ మిర్రర్) :** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఘనంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. సోమవారం సాయంత్రం స్థానిక ఎల్లందు క్లబ్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జీఎం ముఖ్య అతిథిగా పాల్గొని ముస్లిం సోదరులతో కలిసి ఉపవాస దీక్షను విరమించారు.ఈ సందర్భంగా జీఎం ఎన్. రాధాకృష్ణ మాట్లాడుతూ రంజాన్ మాసం క్రమశిక్షణ, దాతృత్వం, సోదరభావానికి నిదర్శనమని పేర్కొన్నారు. కులమతాలకు అతీతంగా అందరూ ఒకేచోట చేరి ఇఫ్తార్ విందులో పాల్గొనడం మత సామరస్యానికి నిదర్శనమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులందరికీ పవిత్ర రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఇఫ్తార్ విందులో భాగంగా ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి లోక కల్యాణం కోసం దువా చేశారు. కార్యక్రమానికి విచ్చేసిన అతిథులకు నిర్వాహకులు అన్ని సౌకర్యాలు కల్పించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ. టు జీఎం జి.ఎల్. ప్రసాద్, ఏఐటీయూసీ రామకృష్ణాపూర్ బ్రాంచ్ సెక్రటరీ అక్బర్ అలీ, బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, సి.ఎం.ఓ.ఏ.ఐ అధ్యక్షులు రమేష్, ఎస్.కె. గ్రూప్ ఏజెంట్ అబ్దుల్ ఖాదీర్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ భూశంకరయ్య, డీజీఎం కిరణ్, డీవైపీఎం ఎం.డి. ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.



# మండల రెవెన్యూ అధికారి గారికి వినతి పత్రం

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి :** నేలకొండపల్లి మండలం ఆర్యా విషయం: నెరవేర్చని రాష్ట్ర ప్రభుత్వం హామీలను తక్షణమే అమలు చేయాలని, అలాగే మండల రెవెన్యూ అధికారిగా మీ పరిధిలోని ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ బీజేపీ తరపున వినతి.రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇవ్వడం జరిగింది. కానీ వాటిలో ఏ ఒక్క హామీ కూడా ఇప్పటివరకు పూర్తిగా అమలు కాలేదు. ముఖ్యంగా యువతకు జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి, వృద్ధాప్య, వితంతు మరియు దివ్యాంగులకు పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, పేదలకు గృహ నిర్మాణ పథకం, రైతులకు రైతు భరోసా. భూ సమస్యల పరిష్కారం వంటి అనేక హామీలు ఇప్పటికీ అమలు కావడం లేదు. ప్రభుత్వం మీద నమ్మకం పెట్టుకొని ఓటు వేసిన ప్రజలు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర నిరాశ వ్యక్తం చేస్తున్నారు.మండలంలో రైతులు తీవ్రమైన ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా సమయానికి అందకపోవడంతో రైతులు పెట్టుబడుల కోసం అప్పులపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.అలాగే వృద్ధాప్య, వితంతు మరియు దివ్యాంగులకు ప్రభుత్వం అందించే అసరా పెన్షన్లు అర్హులైన లబ్దిదారులకు అందడంలేదు. మండలంలో దరఖాస్తులు చేసుకున్న అనేక మంది వృద్ధులు, వికలాంగులు మరియు ఒంటరి మహిళలకు ఇప్పటికీ పెన్షన్లు మంజూరు కాలేదు. అర్హులైన అభ్యర్థులందరి దరఖాస్తులను వెంటనే ఆమోదించి వారికి పెన్షన్లు అందించాలని కోరుతున్నాము.పేదలకు ప్రభుత్వం ప్రకటించిన గృహ నిర్మాణ పథకం కింద అర్హులైన



లబ్దిదారులకు వెంటనే ఇళ్లు మంజూరు చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని మనవి చేస్తున్నాము.కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సుల్లో ప్రజలు దరఖాస్తులు సమర్పించినప్పటికీ వారి సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదు. ఆ దరఖాస్తులను తక్షణమే పరిష్కరించి ప్రజలకు న్యాయం చేయాలని కోరుతున్నాము. గ్రామాల్లో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా పారిశుద్ధ్య నిర్వహణ, మౌలిక సదుపాయాలు మరియు వీధి దీపాలు వంటి ప్రాథమిక సదుపాయాలు సరైన విధంగా అందడం లేదు. ఈ సమస్యలపై వెంటనే చర్యలు తీసుకోవాలి. అలాగే నివాస, ఆదాయ మరియు కుల ధృవీకరణ పత్రాల జారీలో తీవ్ర జాప్యం జరుగుతోంది. అనేక ప్రభుత్వ పథకాలకు ఈ పత్రాలే ప్రామాణికం కావడంతో నిర్ణీత సమయంలో ధృవీకరణ పత్రాలను జారీ చేసి అర్హులు నష్టపోకుండా చూడాలి. అందువల్ల పై సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి మండల పరిధిలోని ప్రజా సమస్యలను పరిష్కరించాలని మనవి

# ఖమ్మం కలెక్టరేట్ ముందు ఐ.ఫ్.టి. యు ధర్నా

**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ బ్యూరో):** కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న 4 కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లను రద్దు చేయాలని దేశ వ్యాప్త ధర్నాలకు భారత కార్మిక సంఘాల సమాఖ్య జాతీయ కమిటీ పిలుపులో భాగంగా ఈరోజు ఐ యఫ్ టి యు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మంలో ప్రదర్శన మరియు కలెక్టర్ రేట్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది ధర్నా అనంతరం సంఘం జిల్లా అధ్యక్షులు షేక్ సుబహాన్ అధ్యక్షతన ధర్నాను ఉద్దేశించి సంఘం జిల్లా కార్యదర్శి ఐ వెంకన్న మాట్లాడుతూ, ఈ దేశ కార్మికులను కట్టు బానిసలుగా మార్చే 4 లేబర్ కోడ్స్ ఉన్నాయి అని,తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయమని ఇప్పుడు జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని వారు అన్నారు.లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ఇతర కార్మిక సంఘాలను కలుపుకొని పోరాటాలను ఉధృతం చేస్తామని,మిలిటెంట్ కార్యక్రమాలకు సైతం సిద్ధమైతామని,వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అదేవిదంగా పోస్ట్ మెట్రిక్ హాస్టల్ కార్మికులకు 13 నెలలుగా జీతాలు రాక కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అయినా కూడా అధికారులు కానీ ప్రభుత్వం కానీ పట్టించుకోకపోవడం సిగ్గుచేటని వారన్నారు,వెంటనే వారికి జీతాలు విడుదల చేయాలని వారు అన్నారు.అంగన్వాడి కార్యకర్తలను పర్మినెంట్ చేయాలని,వారికి పిఎఫ్,ఈఎస్ఐ,ఉద్యోగ భద్రత, రిటైర్మెంట్ బెనిఫిట్ లు సౌకర్యాలు కల్పించాలని వారన్నారు.సంక్షేమ బోర్డును మెరుగుపరచాలని పెండింగ్లో ఉన్న క్లైములు వెంటనే పరిష్కరించాలని వారన్నారు. ఔట్సోర్సింగ్




కాంట్రాక్ట్ ఉద్యోగస్తులకు,సక్రమంగా వేతనాలు ఇవ్వడం లేదని వారి జీవన విధానం గడపడానికి రోజురోజు దిన దిన గండంగా మారుతుందని,వెంటనే ప్రభుత్వం జోక్యం చేసుకొని ప్రతి నెల విత్తనాలు ఇవ్వాలని వారు అన్నారు. అదేవిధంగా 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, 8 గంటల పని దినాన్ని కొనసాగించాలని,సంఘం పెట్టుకున్న కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం తదితర కార్మిక సమస్యలపై మార్చి 23న భారత కార్మిక సంఘాల సమాఖ్య తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ కార్యక్రమన్ని కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గౌని మోహన్ రావు, గుగులోత్ పటేల్, బోడ నాగేశ్వరరావు, మాధవరావు శిరోమణి, పారిజాతం, లక్ష్మి మనీ, పద్మ, డీమార్ట్ రాజు, సైదారావు పోస్ట్ మెట్రిక్ హాస్టల్ కార్మికులు నాగేశ్వరరావు ,శ్రీను, అశోక్, దాట్ల వీరస్వామి, దేవదాస్, రమేష్, రవి, మధు బిబి నాంచారి, లత, విజయ, బూలి తదితరులు పాల్గొన్నారు

# దశలవారీగా గ్రామాన్ని అబివృద్ధి చేస్తా: సర్పంచ్ రమాదేవి

**సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన**



**మునుగోడు మార్చ్ 16 క్రైమ్ మిర్రర్:** గ్రామ అభివృద్ధి ప్రధాన ధ్యేయం అని సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ అన్నారు. మునుగోడు పట్టణ కేంద్రంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మంజూరు చేయించిన ఉపాధి హామీ నిధులు 35 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులను సర్పంచ్ పాలకూరీ రమాదేవి నరసింహ గౌడ్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.గ్రామంలో రోడ్డు సమస్య లేకుండా.దశల వారీగా ప్రభుత్వ సహకారంతో గ్రామాన్ని అబివృద్ధి చేస్తామన్నారు..సెక్రెటరీ రాజశేఖర్ రెడ్డి,వార్డు సభ్యులు నారగోని అనూష జగన్,నాయకులు ఎండి అన్వర్,రాజు గ్రామస్థులు పాల్గొన్నారు.

# బీజేపీ జిల్లా ఐటీ ఇంచార్జీగా చెడం వెంకటరమణ గుప్తా నియామకం



**గండిపేట(క్రైం మిర్రర్):** భారతీయ జనతా పార్టీ బలోపేతమే లక్ష్యంగా అహర్నిశలుకృషి చేస్తానని చెడం వెంకటరమణ గుప్తా అన్నారు. బీజేపీ జిల్లా ఐటీ ఇంచార్జీగా నియమితులైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో బీజేపీ జిల్లా ఐటీ ఇంచార్జిగా బాధ్యతలు అప్పగించిన జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్‌భూపాల్‌గౌడ్, పార్టీ పెద్దలకు హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలోనూ, డిజిటల్ మాధ్యమాల్లో పార్టీని బలోపేతం చేయడంలోనూ తనవంతు కృషి చేస్తానన్నారు. క్రమశిక్షణ గల కార్యకర్తగా పార్టీ విజయానికి అహర్నిశలు శ్రమిస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి డిజిటల్ యుగంలో పార్టీ ఐటీ విభాగం డిజిటల్ సైన్యం వంటిది సమాచార ప్రచారం క్రింద మరియు రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను పార్టీ కార్యకలాపాలను గ్రాఫిక్స్ వీడియోలు మరియు పోస్టుల రూపంలో ప్రజలకు తీసుకెళ్లడం వ్యతిరేక ప్రచారాన్ని తిప్పికొట్టడం పార్టీపై లేదా నాయకులపై వచ్చేటప్పుడు వార్తలను తప్పుడు వార్తలను ఎప్పటికప్పుడు గుర్తుంది వాస్తవాలను ప్రజలకు వివరించడం ఓటర్లతో అనుసంధానం సోషల్ మీడియా వాట్సాప్ ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ ట్విట్టర్ వేదికల ద్వారా యువతను మరియు కొత్త ఓటర్లను పార్టీ వైపు ఆకర్షించడం బూతు స్థాయి నెట్వర్క్ ప్రతి గ్రామం మరియు బూత్ స్థాయిలో సమన్వయ కర్తలను ఏర్పాటు చేసే డిజిటల్ నెట్వర్క్ ను బలోపేతం చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## ఆషా వర్కర్స్ సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఖమ్మం రూరల్ మండల పిహెచ్ సి ముందు ధర్నా

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి :** సిఐటియు.తెలంగాణ ఆషా వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఖమ్మం రూరల్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ( యం వి పాలెం) ముందు సోమవారం రోజు తెలంగాణ ఆషా వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని కి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పెరుమాళ్ళ పల్లి మోహన్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఆషా వర్కర్స్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని,ఫిక్సడ్ వేతనం 18 వేలు ఇవ్వాలని కానీ వేతనం 26 వేలు ఇవ్వాలని,పీయఫ్ ఇయస్ఐ ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని ఫిబ్రవరి నెల వేతనం వెంటనే ఇవ్వాలని అదనపు పనికి అదనపు పారితోషికం ఇవ్వాలని డిమాండ్ చేశారు.రేపు ఎల్లుండి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో కలెక్టరేట్ల ముందు 48 గంటల ధర్నా ను జయప్రదం చేయాలని ఆషా వర్కర్స్ కు పిలుపు ఇచ్చారు. కార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్షులు బి మల్లీశ్వరి కార్యదర్శి బి జ్యోతి జిల్లా నాయకులు సుభద్ర భాగ్యమ్మ.మండల నాయకులు క్రిష్ణ వేణి సూరమ్మ అరుణ సావిత్రి తిరపమ్మ మమత నాగమణి జ్యోతి మంజుల ఉప్పలమ్మ తదితరులు పాల్గొన్నారు.అభినందనలు పెరుమాళ్ళ పల్లి మోహన్ రావు.



# వనపర్తి డిసిసి డాక్టర్స్ సెల్ చైర్మన్ గా పి జే బాబు

వనపర్తి జిల్లా మెడికల్&హెల్త్ వింగ్ విభాగానికి డాక్టర్స్ సెల్ చైర్మన్ గా కొత్తకోట పట్టణ కేంద్రానికి చెందిన డాక్టర్ పి.జె బాబు ను నియమిస్తూ టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు.



**వనపర్తి క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** వనపర్తి జిల్లా మెడికల్ &హెల్త్ వింగ్ విభాగానికి డాక్టర్స్ సెల్ చైర్మన్ గా కొత్తకోట పట్టణ కేంద్రానికి చెందిన చిన్నపిల్లల డాక్టర్ పి.జె బాబు ను నియమిస్తూ టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. సోమవారం అసెంబ్లీ ఆవరణ లో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా డాక్టర్ పి.జె బాబు నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..తనపై నమ్మకంతో అవకాశం ఇచ్చిన టీపీసీసీ అధ్యక్షులకు, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల్ల చిన్నారెడ్డికి దేవరకద్ర ఎమ్మెల్యే జిమధుసూదన్ రెడ్డికి,వనపర్తి ఎమ్మెల్యే తూడిమేఘారెడ్డికి.నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డికి, వనపర్తి డిసిసి అధ్యక్షులు శివసేన రెడ్డి. డాక్టర్స్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు రాజీవ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఖమ్మం జిల్లా నెలకొండపల్లి బౌద్ధ స్తూపం వద్ద మౌలిక వసతుల కోసం వినతి



**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి :** ఖమ్మం జిల్లా నెలకొండపల్లి ప్రాంతంలో ఉన్న చారిత్రాత్మక బౌద్ధ స్తూపం వద్ద మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ ఆల్ ఇండియా భిక్కు సంఘ ప్రతినిధులు జిల్లా పరిపాలన అధికారిని కలిసి వినతి పత్రం సమర్పించారు. గ్రీవెన్స్ కార్యక్రమంలో భాగంగా భిక్కు సంఘ కోఆర్డినేటర్ భిక్కు సద్ధారక్షిత ఈ వినతి పత్రాన్ని అందజేశారు.నెలకొండపల్లి బౌద్ధ స్తూపం దేశ విదేశాల నుండి వచ్చే పర్యాటకులు, భక్తులను ఆకర్షించే ప్రముఖ బౌద్ధ వారసత్వ క్షేత్రంగా ఉన్నప్పటికీ అక్కడ తాగునీరు, ప్రజా మరుగుదొడ్లు, విద్యుత్ మరియు సరైన లైటింగ్ వంటి ప్రాథమిక సదుపాయాలు లేకపోవడం వల్ల సందర్శకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు మరియు చిన్నపిల్లలు ఎక్కువగా ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు.ఇప్పటికే పలుమార్లు సంబంధిత అధికారులకు వినతులు ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల నెలకొండపల్లి బౌద్ధ స్తూపం వద్ద వెంటనే తాగునీటి సదుపాయం ఏర్పాటు చేయడం, ప్రజా మరుగుదొడ్లు నిర్మించడం, విద్యుత్ మరియు సరైన లైటింగ్ సదుపాయాలు కల్పించడం వంటి చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.ఈ సదుపాయాలు ఏర్పాటు చేస్తే పర్యాటకులకు సౌకర్యం కలగడంతో పాటు చారిత్రాత్మక బౌద్ధ వారసత్వ స్థలానికి మరింత ప్రాధాన్యం పెరుగుతుందని భిక్కు సంఘ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ విషయంపై జిల్లా పరిపాలన అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

# 48వ డివిజన్ కు నూతన ట్రాక్టర్ ను కేటాయించిన ఖమ్మం కార్పొరేషన్

నూతన ట్రాక్టర్ కు పూజ కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించిన కార్పొరేటర్.. తోట గోవిందమ్మ రామారావు

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** పారిశుధ్యంలో భాగంగా 48వ డివిజన్ కు ఖమ్మం కార్పొరేషన్ రెండవ విడతలో నూతన ట్రాక్టర్ ను కేటాయించడం జరిగింది. నూతన ట్రాక్టర్ ను డివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ రామారావు స్థానిక వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి తోట రామారావు ట్రాక్టర్ నడుపుతూ కార్మికులను ఉత్తేజపరిచారు. తదనంతరం డివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ రామారావు మాట్లాడుతూ 48 వ డివిజన్ పరిధి చాలా విస్తారంగా ఉందని పాత ట్రాక్టర్ తో రోజు రెండు ట్రిప్పుల పరిమితితో నడిచే క్రమంలో అనేక ఇబ్బందులు పడుతూ చెత్తను నిర్మూలించుటలో ఇటు కార్మికులు, అటు డివిజన్ ప్రజలు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని ఒక నూతన ట్రాక్టర్ ను కేటాయించాలని అనేకసార్లు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని. దీనిలో భాగంగా రెండో విడతలో ఖమ్మం కార్పొరేషన్ కమిషనర్, మేయర్, అసిస్టెంట్ కమిషనర్ గారి చొరవతో ట్రాక్టర్ ను కేటాయించడం చాలా సంతోషంగా ఉన్నదని కొనియాడుతూ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ రోజువారి పారిశుధ్య సిబ్బంది కూడా మా



డివిజన్లో చాలా తక్కువగా ఉందని దీనిపై కూడా ప్రత్యేక దృష్టి సారించి సహృదయంతో అవసరమైన సిబ్బందిని కేటాయించినట్లయితే ప్రభుత్వ లక్ష్యం ప్రజలకు చేరువవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వంగాల వెంకట్, చేతి కృష్ణ, బాబా, కిషన్ నాయక్ , తోకల ప్రభాకర్, ఆర్టీసీ బాబు, లింగారెడ్డి డివిజన్ జవాన్ మరియు కార్మిక సిబ్బంది పాల్గొన్నారు.

# వంద పడకల ఆసుపత్రిని త్వరగా పూర్తి చేయాలి

వంద పడకల ఆసుపత్రిని పూర్తి చేయాలని సిపిఎం ధర్నా.... కలెక్టర్ కు వినతిపత్రం అందజేత...

**చౌటుప్పల్,మార్చి 16, క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల్లోని వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులు పూర్తి చేసి, వైద్యులను నియమించి, త్వరగా వైద్య సేవలు అందించాలని సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం చౌటుప్పల్ లోని ప్రభుత్వ ఆసుపత్రి ముందర ధర్నా నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు . ఈ సందర్భంగా పలువురు సిపిఎం నాయకులు మాట్లాడుతూ... చౌటుప్పల పరిసర ప్రాంతాలలో 8 మండలాల ప్రజలు చౌటుప్పల్ ప్రాంతం నుండి హైవే రోడ్డు ఉండడంవల్ల, అనేక వాహన ప్రమాదాలు జరుగుతుండడంతో, ఇటు ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన వైద్యము లేక, అటు హైదరాబాదుకు వెళ్లి ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యం చేయించుకోలేక ఆర్థిక భారంతో సతమతమవుతున్నారని తెలిపారు. ప్రమాదానికి గురైన బాధితులు సరైన సమయానికి ఆసుపత్రికి చేరలేక మరణించడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ ఉద్దేశంతోనే గత ప్రభుత్వం 36 కోట్లతో వంద పడకల ఆసుపత్రిని ప్రారంభించడం జరిగిందన్నారు.కానీ ప్రభుత్వం, అధికారుల నిర్లక్ష్యం వల్ల సంవత్సరాలు గడుస్తున్న ఆస్పత్రి ప్రారంభానికి నోచుకోలేక పోతుందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి వంద పడకల ఆసుపత్రిని నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేసి అన్ని రకాల వైద్యులను,



నియమించి వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతికి వినతిపత్రం అందజేశారు.ఈ ధర్నా లో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, అవ్వారు రామేశ్వరి, చౌటుప్పల్ 16వ వార్డు కౌన్సిలర్ బత్తుల జయమ్మ దాసు, నాయకులు బండారు నరసింహ ,బత్తుల దాసు, ఆదిమూలం నందీశ్వర్, ఆకుల ధర్మయ్య, కందగట్ల ఆనంద్, సప్పిడి శ్రీనివాసరెడ్డి, చికూరు ఈ దయ, ముగదాల రాములు, ఎండి జానీ, సోమరాజ్, యాదయ్య, పంతంగి సంధ్య, సుర్వి వెంకటేష్, యాదమ్మ, సుర్వి జయమ్మ పాల్గొన్నారు.

# యుద్ధాల పేరుతో ప్రజలపై భారాలు మోపొద్దు:పల్లె శేఖర్ రెడ్డి

**చౌటుప్పల్,మార్చి 16, క్రైమ్ మిర్రర్:** యుద్ధాల పేరుతో ప్రజలపై భారాలు మోపే విధానాలు ఆపి అందరికీ వంట గ్యాస్ అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు.సిపిఐ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం చౌటుప్పల్ బస్టాండ్ ఎదురుగా జాతీయ రహదారిపై నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇరాన్ దేశంపై అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు చేస్తున్న యుద్ధాన్ని వెంటనే ఆపాలని, యుద్ధం వల్ల సామాన్య ప్రజలపై ఆర్థిక భారం పెరుగుతుందని అనేక దేశాలలో గ్యాస్ పేదలకు అందడం లేదని వాపోయారు.పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగే పోయే ప్రమాదం ఉందని అన్నారు . ఇరాన్ లో అణు ఆయుధాలు చేస్తున్నారనే అభియోగంతో ఆదేశంపై దాడి చేసి అకారణంగా పాఠశాలలు, ఆస్పత్రులపై బాంబులు వేసి పసి పిల్లలను,సాధారణ ప్రజలను చంపటం దుర్మార్గమన్నారు. దీనితో భారత దేశంతో సహా అన్ని దేశాలలో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఇదేవిధంగా యుద్ధం కొనసాగితే మన దేశం ఆర్థిక వ్యవస్థ దెబ్బ తినడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, సహాయ కార్యదర్శి ఉడత రామలింగం తదితరులు పాల్గొన్నారు.



# జెవివి ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి

మోరంపూడి సత్యనారాయణ మృతి



**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ బ్యూరో):** ఉమ్మడి ఖమ్మం జిల్లా జన విజ్ఞాన వేదిక మాజీ ప్రధాన కార్యదర్శి మోరంపూడి సత్యనారాయణ సోమవారం మృతి చెందారు.. ఆయన మృతికి జెవివి జిల్లా కమిటీ ప్రగాఢ సంతాపం తెలిపింది. వారి కుటుంబానికి సానుభూతిని తెలిపింది. సత్యనారాయణ జన విజ్ఞాన వేదిక పర్యావరణం, వ్యవసాయ వ్యవసాయం సబ్ కమిటీ కన్వీనర్ గా నూతన వ్యవసాయ పద్ధతులను ప్రచారం చేయడంతో పాటు తన సొంత వ్యవసాయ క్షేత్రంలో నూతన వంగడాలు నూతన పద్ధతులను అమలు చేసేవారు. అలాగే బిటి పత్తి విత్తనాలను వ్యవసాయ శాస్త్రవేత్త ప్రొఫెసర్ వేణుగోపాలరావు సహకారంతో తయారు చేయించి కేజీ కేవలం 100 రూపాయలకే మన జిల్లా రైతులకు అందజేశారు. 1990 నుండి నిర్వహించబడిన అక్షరాస్యత ఉద్యమంలో జోనల్ కోఆర్డినేటర్ గాను, రిసోర్స్ పర్సన్ గాను బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి వేలాది మందిని అక్షరాసులుగా చేయడంలో తన వంతు పాత్రను పోషించారు. తల్లాడ ,కల్లూరు ప్రాంతాల్లో ఐక్య ఉపాధ్యాయ ఉద్యమ ప్రారంభకులలో ఆయన ఒకరు. గణిత ఉపాధ్యాయుడుగా, ప్రధానోపాధ్యాయుడిగా, ఎంఈఓ గా తన బాధ్యతలను అత్యంత క్రమశిక్షణతో బాధ్యతాయుతంగా నిర్వహించారు. ఉద్యోగ విరమణ అనంతరం సామాజిక మార్పుకు రాజకీయ రంగంలో కూడా తన వంతు కృషి చేశారు. వారి లేని లోటు జన విజ్ఞాన వేదిక్కు భర్తీ చేయలేనిదని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు అలవాల నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి.మోహన్ , కే రామారావు పేర్కొన్నారు ఈ మేరకు వారు ఒక ప్రకటన విడుదల చేసారు. వారి మృతికి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

# శ్రీరామనవమి ఉత్సవ కమిటీ ఎన్నిక

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** ఉరుకోండ మండలం మాధారం గ్రామంలోని శివ పార్వతి సీత రామాంజనేయ దేవాలయం సంబంధించి శ్రీరామనవమి ఉత్సవ కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. ఉత్సవాల కమిటీ ప్రతి ఏటా శ్రీ రామనవమికి బ్రహ్మోత్సవాలు మరియు రాముల వారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. ఉత్సవ కమిటీని గ్రామస్థుల అభిప్రాయం మేరకు చైర్మన్, సభ్యులను ఎన్నుకున్నారు. కమిటీ చైర్మన్‌గా పాపిశెట్టి చంద్రమోహన్ ఎన్నుకొగా సభ్యులుగా రాజేశ్వర్ జి, రాములు, రాజేందర్ గౌడ్, వీరారెడ్డి, కిష్టయ్య, ఈశ్వరయ్య, ప్రేమ్, హుస్సేన్, రాజు గౌడ్, బోల్గం దివాకర్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, మల్లయ్య, నిరంజన్, శంకర్ గౌడ్, గణేష్, శ్రీను, రవీందర్, శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, నరేష్, సురేందర్, నగేష్ లను ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు.



# అధికారులు మొద్దు నిద్ర వీడాలి

- ముందస్తు అడ్మిషన్లు నిర్వహించే విద్యాసంస్థలపై చర్యలు ఏవి
- ముందస్తు అడ్మిషన్ నిర్వహిస్తున్న కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలపై దాడులకు సిద్ధం
- ఏఐఎస్ఎఫ్



**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ బ్యూరో):** రాష్ట్రంలో ఇంకా విద్యా సంవత్సరం పూర్తి కాకుండానే ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల్లో ఇంటర్మీడియట్ కళాశాలలు 2026 -2027విద్యా సంవత్సరానికి ముందస్తు అడ్మిషన్ నిర్వహిస్తున్న అధికారులు మాత్రం ముద్దు నిద్ర వీడటం లేదని ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణ అన్నారు. స్థానిక ఖమ్మం గిరిప్రసాద్ భవన్ లో ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఇటికాల రామకృష్ణ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా కొన్ని ప్రైవేట్ కార్పొరేట్ స్కూల్స్ , మరియు ఇంటర్మీడియట్ కళాశాల లో అప్పుడే అడ్మిషన్ పూర్తయినట్టు ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు చెప్పడం బాధాకరమన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు రంగురంగు బ్రోచర్లు తో ప్రచారం చేస్తూ తమ కళాశాల తమ పాఠశాలలోనే చేరాలంటూ పిఆర్వోలు ప్రచారం నిర్వహిస్తున్నారన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ కళాశాల పాఠశాలల్లో ముందస్తు అడ్మిషన్ చేస్తే ఫీజులో రాయితీ కల్పిస్తామంటూ విద్యార్థులు తల్లిదండ్రులను మాయమాటలుతో బురుడి కొట్టిస్తున్నారని ఆయన విమర్శించారు పీజుల పేరుతో వసూలు దండయాత్ర కొనసాగిస్తున్నారన్నారు ప్రైవేట్ కార్పొరేట్ ఇంటర్నేషనల్ స్కూల్ పేరుతో పుట్టగొడుగుల పుట్టకొస్తున్న ప్రైవేట్,కార్పొరేట్ కళాశాలలు పాఠశాలలు నియంత్రించడంలో ప్రభుత్వాలు,ప్రభుత్వాధికారులు గాని దొంద వైఖరిని ప్రదర్శిస్తున్నాయన్నారు. విద్యను సంతలో సరుకుగా మార్చేశాయని అడ్మిషన్ తీసుకోవాలంటే డొనేషన్ల బుక్స్ కు సపరేటు యూనిఫామ్ సపరేట్ అని ఐఐటి పౌండేషన్ సపరేట్ సపరేట్ అని ఇలా రకరకాల బ్రోచర్స్ లో లేని పేర్లతోనే అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తున్న ప్రభుత్వం మాత్రం చోద్యం చూస్తుందే తప్ప ఫీజులు నియంత్రించడంలో విఫలమైందన్నారు. తల్లిదండ్రులు కార్పొరేట్ మోజు ప్రైవేట్ విద్యా సంస్థలకు కాసులు వసూలకు అవకాశంగా మారిందన్నారు. ప్రభుత్వ నిబంధనలను పక్కనపెట్టి అక్రమ వసూళ్లకు తెరలేపుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దునిద్ర వీడి ముందస్తుగా అడ్మిషన్స్ నిర్వహించే విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని లేనియెడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యులు బుర్ర మనోజ్ చిన్నంశెట్టి ఆకాష్ జిల్లా నాయకులు పవన్ గోపి నరేందర్ లోకేష్ భాను కుమారు స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ హామీలను రేవంత్ రెడ్డి అమలు చేయాలి

- బడ్జెట్ సమావేశాల్లో ప్రతి గిరిజన కుటుంబానికి రూ.12 లక్షల సహాయాన్ని అందించాలి
- లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరత్ నాయక్



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి(కడ్తాల్ ):** సాధారణ ఎన్నికల ప్రచారంలో భాగంగా చేవెళ్లలో ఇచ్చిన ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ ను రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని అదే విధంగా వచ్చే బడ్జెట్ సమావేశాలు గిరిజన భరోసా కింద ప్రతి గిరిజన కుటుంబానికి 12 లక్షల రూపాయలు కేటాయించాలని కడ్తాల్ మాజీ జెడ్పిటిసి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జరుపుల దశరత్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కడ్తాల్ మండల కేంద్రంలో సోమవారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. గత 2024 చేవెళ్ల ఎన్నికలలో రేవంత్ రెడ్డి ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ హామీని ప్రకటించి సర్కార్ విఫలమైందని, ఇప్పటికీ రెండున్నర సంవత్సరాలు గడిచిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదని విమర్శించారు. ఈ ప్రభుత్వ పాలనలో గిరిజనులకు ఎలాంటి న్యాయం జరగలేదని ఇప్పటికైనా అసెంబ్లీ సమావేశాల్లో ప్రత్యేక బడ్జెట్ కేటాయింపులో గిరిజనులకు ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. అదేవిధంగా గిరిజన గ్రామ పంచాయతీలను రెవెన్యూ గ్రామపంచాయతీలుగా గుర్తించి న్యాయం చేసి తండాల అభివృద్ధికి పాటుపడాలని కోరారు. గత కెసిఆర్ ప్రభుత్వంలో గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి 6 శాతం ఉన్న రిజర్వేషన్ను 10 శాతానికి పెంచి హైదరాబాద్ నడిబొడ్డులో ఉన్న బంజారాహిల్స్ లో సేవాలాల్ భవనాన్ని నిర్మించి సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా ప్రకటించిందని గుర్తు చేశారు. అదేవిధంగా కల్వకుర్తి నియోజకవర్గం అమనగల్లులో సేవాలాల్ భవనాన్ని నిర్మించి లంబాడీలను ప్రత్యేకంగా గుర్తించడం జరిగిందని కెసిఆర్ ప్రభుత్వంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు అందాయని, అనేక సంక్షేమ కార్యక్రమాలు అదే మాదిరిగా రేవంత్ ప్రభుత్వము నడవకపోతే తగిన బుద్ధి చెప్పవలసి వస్తుందని రాబోవు ఎన్నికల్లో గిరిజనుల సత్తా చూడవలసి వస్తుందని హెచ్చరించారు. కల్వకుర్తి శాసనసభ్యులు అసెంబ్లీ సమావేశంలో గిరిజనుల సమస్యపై మాట్లాడవలసిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుల గురువు బోజ్యా మహారాజ్ సర్పంచులు సేవ్య నాయక్ రామ్ చందర్ నాయక్ ప్రియా రమేష్ చిట్టి రమేష్ నాయక్ శీను నాయక్ లక్ష్మి భాష శ్రీధర్ నాయక్ నీలావతి లోకేష్ నాయక్ మాజీ ఎంపీపీ సువాలి పంతు నాయక్ మాజీ సర్పంచులు తులసి రామ్ నాయక్ హరి చంద్ నాయక్ శ్వేత భూనాథ్ మాజీ ఉపసర్పంచ్ శారద పాండు నాయకులు శీను నాయక్ రవి నాయక్ భీమన్ నాయక్ పత్తి నాయక్ బాబు నాయక్ సేవ్య నాయక్ జైపాల్ నాయక్ సోమ్లా నాయక్ గోపాల్ నాయక్ మల్లేష్ నాయక్ టిక్ లాల్ నాయక్ పవన్ నాయక్ మోహన్ నాయక్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గౌరెల్లి భద్రాచలం భూబాధితులకు బహిరంగ మార్కెట్ రేట్ ప్రకారం మూడు రెట్ల పరిహారాన్ని చెల్లించాలి




**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** గౌరెల్లి భద్రాచలం భూ బాధితులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం బహిరంగ మార్కెట్ ను ఆధారం చేసుకుని మూడు రెట్ల పరిహారాన్ని చెల్లించాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగిస్వామి,టిఆర్ఎస్ మండల అధ్యక్షులు తుమ్మలవెంకటరెడ్డి,మాజీ జెడ్పిటిసి మొగుళ్ళ శ్రీనివాస్ లు డిమాండ్ చేశారు.సోమవారం గౌరెల్లి భద్రాచలం భూ బాధితుల సంఘం ఆధ్వర్యంలో వలిగొండ మండల కేంద్రంలోని నల్గొండ భువనగిరి రహదారి పక్కన నిర్వహించిన నిరసన దీక్షకు వారు మద్దతిచ్చి మాట్లాడుతూ గౌరెల్లి-భద్రాచలం రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులందరూ చిన్నాకారు రైతులని వారి అనుమతి లేకుండా ప్రభుత్వం షార్ట్ లైట్ సర్వేల ద్వారా బలవంతంగా భూములు గుంజుకునే ప్రయత్నం చేస్తుందని వెంటనే ప్రభుత్వం ఈ ఆలోచనకు స్వస్తి చెప్పాలని రైతులతో గ్రామ సభలు నిర్వహించి 2013 భూ సేకరణ చట్టం ప్రకారం బహిరంగ మార్కెట్ విలువను ఆధారం చేసుకుని మూడు రెట్ల పరిహారాన్ని చెల్లించి వారి అనుమతితో సర్వే నిర్వహించాలని డిమాండ్ చేశారు.కేంద్ర బిజెపి ప్రభుత్వంలో మంత్రులుగా ఉన్న తెలంగాణకు చెందిన బండి సంజయ్ కిషన్ రెడ్డిలు,ఉమ్మడి నల్గొండ జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డివెంకటరెడ్డి,ఉత్తంకుమార్ రెడ్డి,స్థానికుడు వలిగొండ వాసి స్థానిక భువనగిరిశాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఎందుకు స్పందించడం లేదో సమాధానం చెప్పాలన్నారు. ఇప్పటికైనా వెంటనే స్పందించి ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో 2013 భూ సేకరణ చట్టం అమలు చేసేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. రైతులతోముఖాముఖి సమావేశాలు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ముందుకు రావాలని రైతుల సమస్యలను నేరుగా విని పరిష్కరించే చర్యలను చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇప్పటికేమండలంలోని ఒకవైపు రీజినల్ రింగ్ రోడ్ పేరుతో రైతులు పెద్ద ఎత్తున తమ భూములు కోల్పోతుండగా మరొకవైపు గౌరెల్లి భద్రాచలం పేరుతో సంగెం గ్రామం నుండి పొద్దుటూరు, ఏదుళ్ళగూడెం,రెడ్ల రేపాక పరిధిలోని దాసిరెడ్డిగూడెం, మల్లేపల్లి,లోతుకుంట, గ్రామాల్లో రైతుల భూములతో పాటు నివాస గృహాలను కూడాకోల్పోతున్నారని వీరి పట్ల ప్రభుత్వం మొండిగా నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా వారికి పరిహారాన్ని అందించి రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇదే రకంగా నిర్లక్ష్య వైఖరితో నిర్బంధంగా భూములను దోచుకునే ప్రయత్నం చేస్తే చూస్తూ ఊరుకోమని భవిష్యత్తులో పెద్ద ఎత్తున రైతులను రైతు కుటుంబాలను సమీకరించి పోరాటాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి భూనిర్వాసితుల సంఘం నాయకులు మల్ల రవీందర్ అధ్యక్షత వహించగా వలిగొండ మాజీ సర్పంచ్ పల్సం రమేష్,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య,రైతు సంఘం జిల్లా నాయకులు చీర్క శ్రీశైలం రెడ్డి,టేకుల సోమారం సర్పంచ్ పడమటి మమత, దాసిరెడ్డిగూడెం సర్పంచ్ రాపోలు గోపి, లింగరాజు పల్లి సర్పంచ్ బొడిగె లింగస్వామి,సిపిఎం మండల కమిటీ సభ్యులు భీమనబోయిన జంగయ్య,కొండే కిష్టయ్య,మంగ బాలయ్య,భూనిర్వాసితులు వెంకట్ రెడ్డి, నారి రమేష్,మల్ల నరేష్,అప్పిడి వెంకట్ రెడ్డి,మల్ల అయ్యన్న, నాగులు,తదితర రైతులు పాల్గొన్నారు



## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో...

### కల్వకుర్తి బస్టాండ్లో ఉచిత అంబలి కేంద్రం ప్రారంభం

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** ఎండాకాలంలో పేద ప్రజలు, విద్యార్థులు, ప్రయాణికులకు ఇబ్బందులు కలగకూడదనే లక్ష్యంతోనే అంబలి కేంద్రాన్ని ఏర్పాటు చేశామని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత, ఉప్పల వెంకటేష్ అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి బస్టాండ్ లో ఆర్యవైశ్య మహాసభ, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో ఏర్పాటుచేసిన అంబలి కేంద్రాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. ఎండాకాలం పూర్తయ్యే వరకు అంబలి కేంద్రం నిరంతరంగా కొనసాగుతుందని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. వేసవికాలంలో దూర ప్రాంతాల నుండి వచ్చే ప్రయాణికులకు వారి దాహార్తిని తీర్చడం కోసం అంబలి కేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాపిశెట్టి రాము, గంప వెంకటేష్, గంధం ప్రసాద్, దాచేపల్లి శ్రీనివాసులు, సూర్యప్రకాష్ రావు, భావండ్ల మధు, మనోహర్ రెడ్డి దారమోని గణేష్, పూరి రమేష్, సుశీల, ఈశ్వరయ్య, వెంకటయ్య, వెంకటేష్, పోల నరేష్, శివ, నరసింహ, శ్రీనివాసులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, కల్వకుర్తి మున్సిపల్ కౌన్సిలర్లు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, వార్డు సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీని సందర్శించిన ఎంపీడీవో జి జలంధర్ రెడ్డి



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ గ్రామపంచాయతీలోని నర్సరీని సోమవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపీడీఓ జి జలంధర్ రెడ్డి సందర్శించి అక్కడ జరుగుతున్న మొక్కల పెంపకం పనులను పరిశీలించారు.నర్సరీలో పెంచుతున్న మొక్కల పరిస్థితిని ఆయన అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా వేప మొక్కలు,రేగి మొక్కల పెంపకంపై వివరాలుతెలుసుకున్నారు.గ్రామంలో చేపట్టనున్న వృక్షారోపణ కార్యక్రమాలకు అవసరమైన మొక్కలను సమయానికి సిద్ధం చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. వేసవి కాలం ఇప్పటికే ప్రారంభమైందని, రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉన్నందున నర్సరీలో ఉన్న మొక్కలకు తగిన నీరు అందిస్తూ ప్రత్యేక శ్రద్ధతో సంరక్షణ చేయాలని ఎంపీడీఓ తెలిపారు. మొక్కలు ఎండకు గురికాకుండా అవసరమైన నీడ ఏర్పాట్లు చేయడంతో పాటు సకాలంలో నీరు పట్టాలనిసూచించారు. నర్సరీలో పెంచుతున్న ప్రతి మొక్క ఆరోగ్యంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తద్వారా భవిష్యత్తులో చేపట్టే వృక్షారోపణ కార్యక్రమాలు విజయవంతం అవుతాయని ఆయన పేర్కొన్నారు. అలాగే నర్సరీలో పెంచుతున్న వేప మొక్కలు రేగి మొక్కలను గ్రామంలోని ప్రతి ఇంటికీ పంపిణీ చేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని ఆయన సూచించారు. దీని ద్వారా గ్రామంలో పచ్చదనం పెంపొందించడమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు కూడా తోడ్పాటు అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వలిగొండ గ్రామ సర్పంచ్ వెంకటపాపిరెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అమెరికా సామ్రాజ్యవాద కాంక్షతోనే దాడులు : రామచంద్రం

### మునుగోడులో సీపీఐ ఆధ్వర్యంలో నిరసన రాస్తారోకో




**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం వైఫల్యంతోనే దేశంలో చమురు సంక్షోభం నెలకొందని సీపీఐ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సురిగి రామచంద్రం విమర్శించారు..ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ అక్రమ దాడులను ఆపాలని. గ్యాస్, పెట్రోల్ ధరలను తగ్గించాలని, చమురు సంక్షోభాన్ని నివారించాలని డిమాండ్ చేస్తూ అంబేద్కర్ విగ్రహం వద్ద భారీ నిరసన వ్యక్తం చేశారు.. అనంతరం వారు.మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం తన విదేశాంగ విధాన ఎంపికల పరిణామాలను, భారతదేశ ఇంధన భద్రత, సరఫరాపై వాటి ప్రభావాన్ని అంచనా వేయడంలో విఫలమైందన్నారు. వినియోగదారులను రక్షించడానికి బదులుగా, ఆ భారాన్ని పూర్తిగా పేద మధ్యతరగతి.ప్రజలపై పడేలా చేసిందని, ఈ వైఫల్యాల పరిణామాలను ఎదుర్కోలేక, ప్రధానమంత్రి ఉపశమనం కల్పించడం కంటే ప్రతిపక్షంపై దాడి చేయడంలో విదేశాలు తిరగడంలో బిజీగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి.టి వెంకటేశ్వర్లు. సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను జిల్లా కౌన్సిల్ సభ్యులు సురిగి చలపతి, బి లాలు ,మండల కార్యవర్గ సభ్యులు,చలిమేడ సర్పంచ్ బండమీది యాదయ్య, దుబ్బ వెంకన్న, ఈ. కైలాస్ ఉప్పునూతల రమేష్. మునుగోటి దయాకర్, ఎం పాండు,వెంకన్న బెల్లం శివయ్య, గోస్కొండ లింగయ్య,శంకర్ కురుమర్తి ముత్తయ్య పాల్గొన్నారు.

## సీ. ఓ.డీ.జంక్షన్ లో 'అరైవ్ అండ్ అలైవ్' అవగాహన కార్యక్రమం

**మాదాపూర్ క్రైమ్ మిర్రర్ :** మాధాపూర్ లోని సీ. ఓ.డీ జంక్షన్ వద్ద రోడ్డు భద్రతపై ప్రజల్లో చైతన్యం పెంపొందించేందుకు 'అరైవ్ అండ్ అలైవ్' అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ట్రాఫిక్ ఆర్. ఐ. శ్రీకాంత్, ఎస్. ఐ. రాములు,ఆర్.ఎస్.ఐ రాఘవేంద్ర మరియు సిబ్బంది హాజరయ్యారు. వాహనదారులు ట్రాఫిక్ నియమాలు తప్పకుండా పాటించాలని, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ వినియోగం ప్రాణాలను కాపాడుతుందని అధికారులు వివరించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ట్రాఫిక్ నియమాలు పాటించడం ద్వారా సురక్షిత ప్రయాణం సాధ్యమవుతుందని తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా డ్రైవింగ్ చేయాలని, వేగ నియంత్రణ పాటించాలని అధికారులు సూచించారు. కార్యక్రమానికి స్థానికులు, వాహనదారులు స్పందించి అవగాహన కార్యక్రమాన్ని అభినందించారు.



# ఇరాన్ పై యుద్ధం ఆపాలి సిపిఐ

**నిరసన వ్యక్తం చేస్తున్న సిపిఐ శ్రేణులు**

**సంస్థాన్ నారాయణపురం, మార్చి 16(క్రైమ్ మిర్రర్):** ఇరాన్ దేశంపై అమెరికా ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధాన్ని వెంటనే ఆపాలని, యుద్ధం వల్ల సామాన్య ప్రజలపై ఆర్థిక భారం పెరుగుతుందని సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చన గోని గాలయ్య అన్నారు సోమవారం నారాయణపురం మండల కేంద్రంలో సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుద్ధం వల్ల ఇరాన్ లోని చమురు ,గ్యాస్ ఇతర ఆయిల్ నిక్షేపాలు ఇతర దేశాలకు ఉత్పత్తి నిలిచిపోవడం మూలంగా మనదేశంలో వంటగ్యాస్ ధర పెరుగుతుందని, రాబోయే రోజుల్లో పెట్రోల్ డీజిల్ ధరలు కూడా పెరిగే అవకాశం ఉందని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చెప్పినట్లు మన దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పని చేస్తున్నదని ఆయన విమర్శించారు భారతదేశ అలీన విదేశాంగ విధానాన్ని తుంగలో తొక్కి భారతదేశ సార్వభౌమాధికారాన్ని అమెరికా అధ్యక్షుని పాదాల వద్ద కేంద్ర ప్రభుత్వం పెడుతున్నదని ఎద్దేవ చేశారు. ఒకపక్క గ్యాస్ కొరత లేదంటూనే మరొకపక్క కృతిమ కొరత సృష్టించి సామాన్య ప్రజానీకానికి గ్యాస్ అందుబాటులో లేకుండా పోయినదని బుకింగ్ చేసుకొని వారం రోజులు గడిచినా గాని రావడంలేదని అదేవిధంగా



హాస్టల్లో రెసిడెన్షియల్ స్కూల్ లలో కట్టెల పొయ్యి మీదనే స్కూల్ పిల్లలకు వంట కొనసాగిస్తున్నారని తక్షణమే వారికి గ్యాస్ సరఫరా చేయాలని అధికారులను డిమాండ్ చేశారు. అదేవిధంగా నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించి సామాన్య ప్రజలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, జిల్లా సమితి సభ్యులు చిలువేరు అంజయ్య , కలకొండ సంజీవ రైతు సంఘం నాయకులు తోకల రాంరెడ్డి,పల్లె మల్లారెడ్డి, నల్లవెల్లి ముత్యాలు,సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు పొట్ట శంకరయ్య, సుర్వి నరసింహ, మహ్మదాబాద్ సర్పంచ్ ముత్యాల అంజయ్య, భీమనపల్లి గాలయ్య, ఈద మల్లయ్య, బైకని రాజు, దుబ్బాక కిషన్, పందుల యాదగిరి, ఎర్రోళ్ల లింగయ్య, పల్లె గోపాల్ రెడ్డి, గడ్డం యాదగిరి, కే.నాను తదితరులు పాల్గొన్నారు

# సాగు తాగు నీటి కోసం కథంతొక్కిన మునుగోడు మండల రైతన్నలు

- మునుగోడులో బారి ర్యాలీ నిరసన
- తహాశీల్దార్ కు వినతి పత్రం అందజేత
- ఉదయసముద్రం ప్రాజెక్ట్ కాలువలు పూర్తి చేయాలి
- బీడు భూములకు నీరు అందించాలి
- మునుగోడు మండలములో చెరువులు నింపాలి
- ఉదయ సముద్రం మునుగోడు రైతాంగ వేదిక

**మునుగోడు మార్చి 16 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** మునుగోడు మండల రైతులకు సాగు మరియు తాగునీటి కోసం మండల కేంద్రంలో రైతులు భారీ ర్యాలీ నిర్వహించారు. కలవలపల్లి మాజీ సర్పంచ్ రైతు గట్టుపల్లి నర్సిరెడ్డి ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ముందు నిర్వహించిన రైతాంగ ధర్నా కార్యక్రమంలో మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల రైతులు మాజీ తాజా ప్రజా ప్రతినిధులు సర్పంచులు పార్టీలకతీతంగా పాల్గొని నిరసన తెలిపి తహసిల్దార్ కు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు.. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. వ్యవసాయం మా రైతుల జీవనాధారం అని ప్రస్తుతం గ్రామాల్లో అనేక మంది రైతులు భూగర్భ జలాలపై ఆధారపడి వరి పంటను సాగు చేస్తున్నారని గుర్తుకు తెచ్చారు.. దురదృష్టవశాత్తు మునుగోడు మండలం ఫ్లోరోసిస్ ప్రభావిత ప్రాంతంగా ప్రసిద్ధి చెందింది. అధిక ఫ్లోరైడ్ వల్ల వ్యవసాయానికి మాత్రమే కాకుండా మనుషుల వినియోగానికి కూడా ప్రమాదకరంగా మారిందన్నారు.. వ్యవసాయం మా రైతుల జీవనాధారం అని సరిపడా సాగునీరు లేక ప్రస్తుతం పొలాల్లో ఉన్న వరి పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు కాలువలు పూర్తి చేసి నీరు అందించాలని,మునుగోడు మండలములోని చెరువులకు నీరు అందించాలని,మండలంలోని చెరువులు మరియు సాగునీరు వనరులను అనుసంధానం చేసి మా పొలాలకు వెంటనే సాగునీరు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.. ఉదయ సముద్రం ప్రాజెక్టు కాలువలు పూర్తి చేసి మునుగోడు మండలానికి నీరు అందించాలని





లేనియెడల ముందు ముందు పెద్ద ఎత్తున ఉదయ సముద్రం రైతాంగ వేదిక ద్వారా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు..ఈ కార్యక్రమంలో పోలగోని సత్యం, బోలుగురి నరసింహ, సురిగి చలపతి,గురిజ రామచంద్రం,పోలగోని సైదులు గౌడ్,గజ్జల బాలరాజు, సుధాకర్, గోస్కొండ లింగయ్య,బూడిద లింగయ్య యాదవ్,జాజుల అంజయ్య,చిలుముల రాజు చావల శ్రీను,నన్నూరి వెంకటరెడ్డి, బోయ లింగస్వామి, జిట్టగోని సైదులు, బొల్లు సైదులు, బండారు శ్రీనివాస్, వివిధ గ్రామాల రైతులు పార్టీలకు అతీతంగా పాల్గొన్నారు..

# ఎమ్మెల్యే దృష్టికి సమస్యలు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** జిహెచ్ఎంసి జిల్లెల్గూడా 59వ డివిజన్ పరిధిలోని ఆర్.ఎన్. రెడ్డి నగర్, లక్ష్మీ నగర్ కాలనీలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ దెబ్బతిన్న సమస్యపై కాలనీ ప్రతినిధులు మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ మరియు సూపరింటెండెంట్ ఇంజనీర్ కి తక్షణమే చర్యలు తీసుకుని డ్రైనేజీ వ్యవస్థను పునర్నిర్మించాలని సూచించారు. అధికారులు త్వరలోనే ఎస్టిమేషన్ సిద్ధం చేసి పనులు



ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం మాజీ కార్పొరేటర్ సిద్దాల బీరప్ప ఆధ్వర్యంలో జరిగింది. కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి, జనరల్ సెక్రటరీ నిరంజన్ రెడ్డి, ట్రెజరర్ రవికుమార్ తో పాటు కాలనీ పెద్దలు గట్టు నరసింహ, సూర్యనారాయణ, కిరణ్ రెడ్డి, రంజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కోతులు కుక్కల బెడద నుండి గ్రామ ప్రజలకు విముక్తి కలిగించాలి

**సర్పంచ్ వెంకట పాపిరెడ్డికి వినతిపత్రం అందజేత**

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్ ఆధ్వర్యంలో వలిగొండ పట్టణంలో ముఖ్యంగా కోతుల,కుక్కల బెడద నుండి వలిగొండ ప్రజలకు విముక్తికలిగించాలని,పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రేబిస్ వాక్సిన్అందుబాటులో ఉంచాలని,24 గంటలు వైద్య సదుపాయం కల్పించాలని స్థానిక సర్పంచ్ కుంభం వెంకటపాపిరెడ్డిని కోరుతూ వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు బంధారపు లింగస్వామి,బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చు శ్రీనివాస్,బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి గంగదరి దయాకర్,బీజేపీ వార్డు సభ్యులు మైసోళ్ల రామనర్సు,దంతురి అరుణ్,బీజేపీ మండల కార్యదర్శులు కీర్తి వెంకటేష్,మైసోళ్ల మత్సగిరి,బీజేవైయం అసెంబ్లీ కన్వీనర్ బుంగమట్ల మహేష్,బీజేపీ నాయకులు పాతకోట నరేష్,ఎర్రబోలు జంగయ్య,సోమ శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి**

**చౌటుప్పల్. మార్చు 16. క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి అన్నారు.సోమవారం కందాల రంగారెడ్డి స్మారక భవనంలో రాగిరు కిష్టయ్య అధ్యక్షతన మండల కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వేసవికాలం ప్రారంభం కావడంతో బావులలో, బోర్లలో నీళ్లు అడుగంటాయని అన్నారు.పచ్చని పొలాలన్నీ నెర్రలు పారాయని రైతాంగం ఆవేదన వ్యక్తం చేస్తుందని అన్నారు.ఎండిపోయిన పొలాలను అధికారులు పరిశీలించి రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. సిపిఎం నిర్వహించే ప్రజా పోరాటాలలో ప్రజలు భాగస్వామ్యం కావాలని అన్నారు. రైతంగం పక్షాన సిపిఎం నిలబడుతుందని అన్నారు.ఇంటింటికి సిపిఎం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గంగాదేవి సైదులు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, రాగిరి కిష్టయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు చీరిక సంజీవరెడ్డి, పల్లె మధుకృష్ణ,అంతటి అశోక్, ఆదిమూలం నందీశ్వర్,బోయ యాదయ్య, పొట్ట శ్రీనివాస్ జక్కిడి దేవేందర్ రెడ్డి కొంతం సుశీల చెరుకు లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.



# సరూర్‌నగర్ ప్రజావాణి కార్యక్రమంలో కొత్తపేట మాజీ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్

**ఎల్బీనగర్ మార్చ్16, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** సరూర్‌నగర్ సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కొత్తపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్, డిప్యూటీ కమిషనర్ భువనగిరి శ్రీనివాసరావు ని కలుసుకుని కొత్తపేట డివిజన్‌కు సంబంధించిన పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. మూసీ పరివాహక ప్రాంతంలో దోమల సమస్య, మూసీ నది వద్ద భారీగా గుఱ్ఱపు డెక్కా (నీటిలో పెరిగే మొక్కలు) పెరిగిపోవడంతో దోమలు విపరీతంగా పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు. వెంటనే గుఱ్ఱపు డెక్కాను తొలగించి దోమల నివారణకై డ్రోన్ స్ప్రే నిర్వహించాలని పవన్ విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై డిప్యూటీ కమిషనర్ తక్షణమే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గాయత్రీపురం నుండి ఎస్ఆర్ఎల్ కాలనీ వరకు రహదారి సమస్య,గాయత్రీపురం నుండి ఎస్ఆర్ఎల్ కాలనీ వరకు స్టార్మ్ వాటర్ డ్రెయిన్ పనులు దాదాపు పూర్తయ్యాయి, అయితే ఆ పనుల కారణంగా రహదారులు పూర్తిగా దెబ్బతిన్నాయి దీనివల్ల ప్రజలు నడవడానికి, వాహనాలు నడపడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని డిప్యూటీ కమిషనర్ కు తెలియజేశారు. ఈ ప్రాంతంలో కొత్త సిసి రోడ్లు మంజూరు చేయాలని, గతంలోనే కమిషనర్ హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తుచేస్తూ వెంటనే నిధులు మంజూరు చేయాలని ఆయన కోరారు. ఇప్పటికే మంజూరైన రూ.1 కోటి కార్పొరేటర్




ఫండ్స్‌తో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు ఇప్పటికీ ప్రారంభం కాలేదని తెలిపారు. ఆ పనులను వీలైనంత త్వరగా ప్రారంభించాలని డిప్యూటీ కమిషనర్ ని కోరారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరావు ఆ యొక్క పనులను వెంటనే ప్రారంభించాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట డివిజన్ బిజెపి అధ్యక్షులు మంచి రాజేష్ కుమార్, జిల్లా నాయకులు వగ్గుల సుందర్ నారాయణ, అశ్విన్ సింగ్, కొత్తపేట ప్రాంత వాస్తవ్యులు కొమ్ము యాదగిరి మరియు పలు విభాగాల జిహెచ్ఎంసి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు వృత్తి విద్యతో ఆర్థిక స్వావలంబన సాధించాలి

- **మందమర్రిలో 'కాస్మోటాలజీ' శిక్షణ తరగతులు ప్రారంభం**
- **రూ 3 లక్షలతో శిక్షణ సామాగ్రి ఏర్పాటు: జిఎం ఎన్.రాధాకృష్ణ**


**మందమర్రి మార్చి 16 (క్రైమ్ మిర్రర్):** మందమర్రి, మార్చి 16: సింగరేణి ప్రభావిత ప్రాంతాల్లోని మహిళలు వృత్తి విద్యా కోర్సుల్లో శిక్షణ పొంది ఆర్థిక స్వావలంబన సాధించాలని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ పిలుపునిచ్చారు. సోమవారం మందమర్రిలో సింగరేణి సేవా సమితి, రీజనల్ డైరెక్టరేట్ ఆఫ్ స్కిల్ డెవలప్‌మెంట్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'కాస్మోటాలజీ శిక్షణా తరగతులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తితో పాటు సామాజిక బాధ్యతలో భాగంగా పరిసర గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తోందని తెలిపారు. రామకృష్ణపూర్, మందమర్రి, సోమగూడెం, కాసిపేట ప్రాంతాల నుంచి మహిళలు ఈ శిక్షణలో పాల్గొనడం అభినందనీయమన్నారు. గతంలో వెల్డింగ్ టెక్నాలజీలో 174 మందికి శిక్షణ అందించామని, మహిళల విజ్ఞప్తి మేరకు బ్యూటీషియన్ కోర్సును ప్రారంభించినట్లు చెప్పారు. ప్రస్తుతం కాస్మోటాలజీ రంగానికి మంచి ఆదరణ ఉందని, పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఈ వృత్తి ద్వారా మంచి ఆదాయం పొందే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. మహిళలు ఈశిక్షణను సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకోవాలని సూచించారు. ఇటీవల అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకున్న సందర్భాన్ని గుర్తుచేస్తూ మహిళలు కేవలం ఇంటికే పరిమితం కాకుండా వ్యాపార, స్వయం ఉపాధి రంగాల్లో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మహిళల్లో ఆత్మవిశ్వాసం ఉంటే వారు ఏ లక్ష్యాన్నైనా సాధించగలరని ఆయన ఆశాభావం వ్యక్తం



చేశారు. రెండు వారాల పాటు జరిగే ఈ శిక్షణలో నేర్చుకున్న విషయాలను ప్రాక్టికల్‌గా ఆచరణలో పెట్టాలని, కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. శిక్షణ కోసం అవసరమైన సామాగ్రి కొనుగోలుకు కంపెనీ మూడు లక్షల రూపాయలు ఖర్చు చేసిందని తెలిపారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే శిక్షణార్థులకు భోజన వసతి సౌకర్యాలు కూడా కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. శిక్షణ పొందిన మహిళలు సొంతంగా బ్యూటీ పార్లర్లు ఏర్పాటు చేసుకుని స్వయం ఉపాధి సాధించాలని, ఆ కేంద్రాల ప్రారంభోత్సవాలకు తమను ఆహ్వానించాలని ఆయన కోరారు. యువత, మహిళల స్వయం అభివృద్ధికి సింగరేణి ఎప్పుడూ ముందుంటుందని పేర్కొంటూ "జై సింగరేణి" నినాదంతో తన ప్రసంగాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మందమరి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, డివైపిఎం ఆసిఫ్, జిఎం వి టి సి అడిషనల్ మేనేజర్ టి.శ్రీధర్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సత్యనారాయణ అశోక్ కుమార్, జిఎం వి టి సి అసిస్టెంట్ ట్రైనింగ్ మేనేజర్, కాస్మోటాలజీ ట్రైనర్ ప్రీతి పాల్గొన్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన చల్ల రమేష్ రెడ్డి

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ జిల్లా మహాదేవపూర్ మండలం సూరారం గ్రామంలో జరిగిన పలు వివాహ శుభాకార్యాలకు గ్రామశాఖ అధ్యక్షులు చల్ల రమేష్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు నూతన దంపతులకు చిరుకానుకలు అందజేసి, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.





# రోజు విడిచి రోజు నీటి సరఫరా చేయాలంటూ వాటర్ బోర్డు అధికారులకు వినతి పత్రం

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** జిహెచ్ఎంసి మీర్ పేట్ 60వ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో మరియు వీకర్ సెక్షన్లలో మంచినీటి సరఫరా సమస్యపై హెచ్ఎమ్డబ్ల్యూఎస్ డీజీఎం కి మాజీ కార్పొరేటర్ అనిల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో కాలనీవాసులు వినతిపత్రం అందజేయడం జరిగింది. నాలుగు రోజులకు ఒకసారి ఇచ్చే నీటిని కూడా సరిగ్గా ఇవ్వడం లేదని, వీలైతే రెండు రోజులకు ఒకసారి ఇవ్వాలని అలాగే జిల్లెల్లగూడ (బీరప్ప గడ్డ)మల్ రెడ్డి రంగారెడ్డి నగర్ కాలనీలో నిర్మించిన 20 లక్షల లీటర్ల ఓవర్ హెడ్ ట్యాంక్ కి పూర్తిగా నీటిని సరఫరా చేసి ప్రజల అవసరాలకు కావలసిన నీటిని సరఫరా చేయాలంటూ కోరడం జరిగిందని, ప్రస్తుతం 60వ డివిజన్ లో వాటర్ సప్లై వైశాలి నగర్ డివిజన్ మరియు సాహెబ్ నగర్ డివిజన్ గా ఉన్నాయి వాటిని ఒకే కార్యాలయం క్రింద పనిచేసేలా చర్యలు తీసుకోవాలంటూ వినతి పత్రం ఇవ్వడం జరిగిందని ఈ సమస్యపై డీజీఎం రేఖ స్పందిస్తూ పది రోజుల్లో ఈ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని అనిల్ కుమార్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయి సామ్రాట్ నగర్ కాలనీ అధ్యక్షులు ధారాల మధు, మాజీ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి మరియు నరసింహ చారి ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు.

## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో బోయపల్లి రాఘవేందర్ రెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** ప్రజలకు అనుకూలంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ఏఐసీసీ విచార్ విభాగ్ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ పర్యటనలు భాగంగా బడంగ్‌పేట్ పరిధిలోని డివిజన్-57లో అల్మాస్‌గూడ నుండి గుర్రం గూడ ఏరియా పరిధిలో ఉన్న పబ్లిక్ టాయిలెట్‌ను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశం పట్టణంలో పరిశుభ్రతను పెంపొందించడం, ప్రజలకు మెరుగైన పౌర సౌకర్యాలు అందించడం మరియు కాలనీల్లో ఉన్న మౌలిక వసతుల సమస్యలను దశలవారీగా పరిష్కరించడం. బహిరంగ మల విసర్జన రహిత పట్టణంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఆధునిక సౌకర్యాలతో కూడిన పబ్లిక్ టాయిలెట్స్ ఏర్పాటు చేయడం, అలాగే కాలనీల్లో డ్రైనేజీ, రోడ్లు మరియు పారిశుద్ధ్య నిర్వహణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బడంగ్‌పేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సరస్వతి, డి.ఈ వెంకన్నతో స్థానిక నాయకులు దిండు శ్రీనివాస్ గౌడ్, తిరుపతయ్య, నార్సింగ్, సోమయ్య, యాదయ్య, లక్ష్మణ్, రఘు, వెంకటేష్, శ్రీనివాస్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# డబుల్ బెడ్రూం ఇండ్లు పేదలకు ఇవ్వాలి: యాదగిరి హోళియదాసరి

**నర్సాపూర్, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మార్చి 16:** నర్సాపూర్‌లో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పేదల కోసం నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లు ఇప్పటికీ ఖాళీగా ఉండి వృథాగా పడివున్నాయని, వాటిని వెంటనే అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని నర్సాపూర్ జనసేన పార్టీ నాయకులు శాఖమూరి యాదగిరి హోళియదాసరి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన స్థానిక నర్సాపూర్ ఆర్డీవో పి. రామకృష్ణ గారికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు సొంతింటి కలను నెరవేర్చాలనే ఉద్దేశంతో డబుల్ బెడ్రూం ఇండ్లను నిర్మించిందని, కానీ అవి ఇప్పటికీ వినియోగంలోకి రాకపోవడం దురదృష్టకరమని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మరియు అధికారులు అర్హులైన పేదలను గుర్తించి వెంటనే ఆ ఇండ్లను పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదే విధంగా ఎంఆర్ఓ తహసీల్దార్ కి, ఎంపీఎస్ చైర్మన్ కి కూడా వినతి పత్రం



అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నవీన్, మణిదీప్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక ప్రజా సమస్యలపై సీపీఎం సర్వే

**ప్రజా సమస్యలు పరిష్కరించడంలో పాలకులు విఫలం**

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్)** మండల సీపీఎం కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ప్రజా సమస్యలపై సర్వే చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ. రంగారెడ్డి జిల్లా నాయకులు, బాలాపూర్ మండల ఇంచార్జి గోరెంకల నర్సింహా సర్వేలో పాల్గొని మాట్లాడుతూ బాలాపూర్ మండలం మీర్పేట్, జిల్లెల్లగూడ, అల్మాస్గూడ ఉన్నటువంటి చెరువులను పరిరక్షించాలని, కబ్జా నుండి విముక్తి చేయాలని చెరువుల్లో గుర్రపుడెక్కలను తొలగించాలని, చెరువుల ప్రాంతాలలో దోమలు విజృంభిస్తున్నాయని, దీంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని కాబట్టి అన్ని చెరువులలో ఉన్న గుర్రపు డెక్క తొలగించి దోమలను నివారించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించడం జరిగింది. పాలకులు ప్రజల సమస్యలు పరిష్కారం చేయకుండా విఫలం అయ్యారని, మీర్ పేట్ నుండి జిల్లెలగూడ వరకు ఉన్న రోడ్డు గుంతల మాయంతో వాహనదారులు అనేక ఇబ్బందులు ఎదురకొంటున్నారని, రోడ్లపై డ్రైనేజీ పొంగిపోయిన మున్సిపాలిటీ అధికారులు స్పందన కరువు అయ్యిందని, ఇప్పటికైనా వెంటనే స్పందించి ఈ సమస్యలు పరిష్కరించాలని లేదంటే ప్రజలను ఐక్యం చేసి మున్సిపాలిటీ కార్యాలయం ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు దాసరి బాబు, శేఖర్ యాదవ్, యాదగిరి చారి, దాసరి నరసింహ, నీలం వెంకయ్య, మల్లికార్జున్, ఎల్లంకి లక్ష్మారెడ్డి, బురాన్ పాల్గొన్నారు.

# కట్టెల పొయ్యి మంట



**సంస్థాన్ నారాయణపురం, మార్చి (క్రైమ్ మిర్రర్):** ఎల్పిజి గ్యాస్ వినియోగదారుల్లో గందరగోళం కట్టెల పొయ్యి పెడుతుంది పొగ మంట వలయం ఒకపక్క గృహ అవసరాలకు గ్యాస్ కొరత లేదని ఒక కమర్షియల్ గ్యాస్ కొరత కొంత ఇబ్బంది ఉందని ప్రభుత్వాలు చెప్తున్నప్పటికీ కొంత కొరత అయితే కనిపిస్తుంది కట్టెల పొయ్యి మీద వంట వండితే కమ్మగా ఉంటదని ఆ రుచి వేరప్పా ఆ కిక్కే వేరప్పా అన్నట్టు ఒకప్పటి మాట ఆ మాట ఇప్పటికి నిజమైనప్పటికీ నేటి పరిస్థితి చూస్తుంటే తిరిగి మళ్ళీ కట్టెల పొయ్యి మీదనే వండవలసి వస్తున్న పరిస్థితి మన కండ్ల ముందర కూడా కనిపిస్తున్న కట్టెల పొయ్యి కష్టాలు ఈ మధ్యకాలంలో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్న దృశ్యాలు మీరు చూసి ఉండొచ్చు కారణం ఇరాన్ ఇజ్రాయిల్ అమెరికా మధ్య జరుగుతున్న యుద్ధమే అని చెప్పకనే చెప్పొచ్చు సంక్షోభం ఏర్పడి చమురు ధరలు కొండెక్కాయి ఎల్పిజి గ్యాస్ సరఫరా చేయడంలో తీవ్ర కొరత చవిచూస్తుంది పైకి మాత్రం గృహ అవసరాలకు ఎల్పిజి గ్యాస్ అందుబాటులో ఉందని చెబుతున్న వ్యాపార అవసరాలకి కొంత కొరత ఉందని తెలుస్తుంది కండ్లకు కట్టినట్టు కనిపిస్తుందని అనుకోవాలి ఎందుకంటే ఇప్పటికే కొన్ని హోటల్స్ మూతపడ్డాయి ఇంకా చిరు వ్యాపారాలు అయితే మొత్తానికి కట్ట కట్టేశారు ప్రభుత్వ పాఠశాలల్లో ఎదుర్కొంటున్న ఇబ్బందులు అన్నీ కావు కట్టెల పొయ్యి మీద వండవలసి వస్తుందని తిప్పలు పడవలసి వస్తుందని ఎవరు ఊహించి ఉండరు ప్రత్యామ్నాయం కూడా ఆలోచించి ఉండకపోవచ్చు దర్జాగా కాలు



మీద కాలేసుకుని కూర్చున్న మహిళలు కూడా పసిగట్టి ఉండకపోవచ్చు కట్టెల పొయ్యినే మైమరిపించే అంత ఎల్పిజి గ్యాస్ నిండుగా నూరేళ్ళ వర్ధిల్లుతుంటే అట్లాంటిది ఇట్లాంటి సంక్షోభం ఏర్పడుతదని కలలో కూడా అనుకోని ఉండకపోవచ్చు అయినా నేడు పొయ్యిల కట్టెలు కూడా దొరికే పరిస్థితి లేకుండా పోయింది అడవి సంపదను అడ్డంగా నరికేశారు కంటికి కనిపించేంతవరకు చెట్ల జాడలేలేవు ఇంకా పొయ్యిల కట్టెలు ఎక్కడివి పోయి మీద ఉండేది ఎక్కడిది ఇప్పటికే సామాన్యుడు ఒక గజం భూమి కొనే పరిస్థితి లేదు అదే సామాన్యుడు బంగారం కొనుక్కునే పరిస్థితి లేదు అదే సామాన్యుడు సంతోషంగా బిడ్డ పెళ్లి చేసే పరిస్థితి లేదు రోజు రోజుకి నిత్యవసర సరుకుల ధరలు వెన్నులో వణుకు పుట్టిస్తున్నాయి ఇంకా పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు పేద ప్రజలకు అందుబాటులో లేకుండా పోతున్నాయి మంట పెట్టకుండానే గుండెలో మంట పెడుతున్నాయి నేడు యుద్ధ ప్రభావంతో వెనకటి కాలంలో వాడిన కట్టెల పొయ్యి మళ్లీ మొదలు పెట్టవలసి వస్తుంది కట్టెల పొయ్యి మీదనే వండవలసి వస్తుంది టెక్నాలజీతో దూసుకుపోతున్నావా వెనుకబడే ఉంటున్నావా అర్థం కాని పరిస్థితి తిరోగమనమై వెనక్కి వస్తున్నామా లోపం ఎవరిదైనా కావచ్చు

## పర్మిషన్ ఒక చోట పాఠశాల మరొకచోట

ఇదిలా ఉండగా సీబీఎస్ఈ అనుమతి లేకుండానే ఆ పేరుతో అడ్మిషన్లు నిర్వహిస్తున్నారని ఆరోపిస్తూ ఎస్ఎఫ్ఐ నాయకులు తీవ్రంగా స్పందించారు. విద్యార్థుల భవిష్యత్తును పణంగా పెట్టి ఈ దందా కొనసాగుతుండగా విద్యాశాఖ అధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఆశ్చర్యకరమని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అజయ్ మండిపడ్డారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకుడు అజయ్ ఎంఈఓ తీరుపై కూడా తీవ్రంగా విరుచుకుపడ్డారు. తాము ఫిర్యాదు చేసినప్పటికీ ఎంఈఓ నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. సమస్యపై స్పందించాల్సిన అధికారులు పొంతన లేని సమాధానాలు ఇస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సీబీఎస్ఈ అనుమతి లేకుండానే ఆ పేరుతో ప్రచారం చేయడం విద్యార్థుల భవిష్యత్తుతో జూదం ఆడటమేనని విమర్శిస్తూ వెంటనే ఈ వ్యవహారంపై విచారణ చేపట్టి సంబంధిత పాఠశాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులు వెంటనే స్పందించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.




# నేటి యువత ఆదర్శంగా ఉండాలి

టి.జి.వై. ఏ అధ్యక్షులు కోడిరెక్క ఉమా శంకర్

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం జిల్లా :** మేర యువ భారత్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని టి.ఎస్. క్యాబ్ వేదికగా జరిగిన ఇంటర్ డిస్ట్రిక్ట్ యూత్ ఎక్స్చేంజ్ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా నుండి ఎంపికైన వారిలో తెలంగాణ గ్రాడ్యుయేట్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు 13 మంది ఎంపిక కావడం విశేషం ఈ నెల 9 నుండి 13 వరకు జరిగిన ఈ కార్యక్రమంలో అనేక అంశాలలో ప్రతిభ కనబరిచి మేధావులతో ఉపన్యాసాలలో పాల్గొని 5 రోజులపాటు సాగిన ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసిన సంస్థ సభ్యులను తెలంగాణ గ్రాడ్యుయేట్స్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు కోడిరెక్క ఉమా శంకర్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత దేశానికి బలమైన సంపద అని చెడు



మార్గంలో కాకుండా ఇలాంటి మంచి కార్యక్రమాల్లో పాల్గొన్నపుడే వారి శక్తి యుక్తులు దేశానికి ఉపయోగపడతాయన్నారు. ఈ సందర్భంగా వారికి ధ్రువపత్రాలు అందించి అభినందించారు.